# చేదు

కోలపల్లి ఈశ్వర్



పేరు ప్రమీల
ఊరు అమలాపురం.
తెల్లగా సన్నగాఎత్తుగా ఉంది.
టెన్నిప్ కోర్టు అర్థమయ్యిందనుకుంటాను. అయినా ముఖం మాత్రం కళగానే ఉంది. ముఖ్యంగా కళ్లు మిలమిలా మెరుస్తూ చాలా బావున్నాయి. అలాగని విశాలనేత్రికాదు. అయితేనేం? ఆ కళ్లలో ఏదో చెప్పలేని ఆకర్షణ!
"కూర్చోమ్మా" అన్నాను కుర్చీ చూపుతూ.
"ఫర్వాలేదండి" అంది కూర్చోకుండా చేతిలోని ఫైల్ని హత్తుకుంటూ అలాగే నిలబడిపోయింది.
"ఫర్వాలేదు కూర్చో" అని నేను మరోసారి రెట్టించాక అప్పుడు కూర్చుంది.

ఎరుపు మీద తెలుపు పూలున్న సిల్క్ చీర. ఎరుపు రంగు జాకెట్. మెడలో ఎరుపు రాళ్లున్న నెక్లెస్. చెవులకు ఎరుపు రాళ్లున్న దిద్దులు. రెండు జెడలు వేసుకుంది. రెండు జెడల్లోనూ రెండు ఎఱ్ఱగులాబీలు. నుదుట ఎరుపు రంగు స్టిక్కర్ బొట్టు.

"నా సర్టిఫికెట్లున్నాయండి. మీరడుగుతారేమోనని తెచ్చానండి". అంటూ చేతిలోని ఫైల్ని టేబుల్ మీద పెట్టి, నా ముందుకు తోసింది.

"అది కూడా తెచ్చానండి. ఇవ్వమంటారా అండి?" అంటూనే భుజానికున్న వ్యానిటీ బ్యాగ్‌లోంచి ఫొటో ఆల్బమ్‌ని బైటికి తీసిందామె.

నేను చెయ్యి చాచాను.

ఆమె దాన్ని నాచేతి కందించింది.

నేను ఆ ఆల్బమ్‌నోసారి తిరగేశాను.

ఫర్వాలేదు. శరీర సౌష్టవం అంతగా లేదన్నమాటేగానీ చాలా ఫొటోల్లో చాలా చాలా అందంగా ఉందామే!

అవసరమైతే ప్యాడింగ్ పెట్టి మానేజ్ చేసేయ్యొచ్చు. శమంత, విరాగిణి, పుష్ప వీళ్లంతా ఏమంత బాగుండి చచ్చారని? అయినా వాళ్లంతా వెండి తెరమీద వెలిగిపోవటం లేదూ?" అనుకున్నాను నేను.

నేనా ఆల్బమ్‌ని తిరగేస్తుండగా ఆమె నాకేసి ఊపిరి బిగబట్టి చూస్తూండటాన్ని నేను చాలా స్పష్టంగా గమనించాను.

"ఎందుకమ్మా అంత టెన్షన్‌గా ఫీలవుతావ్? బీ రిలాక్స్‌డ్" అంటూ చేతిలోని ఆల్బమ్‌ని మూసి ప్రక్కన పెట్టి

"అప్పన్నా! రెండు కూల్‌డ్రింక్స్ పట్రా" అని కేకేశాను.

వరండా మీదున్న "అప్పన్న అలాగేసార్" అంటూ బదులిచ్చి అట్నుండటే వెళ్లిపోయాడు కూల్‌డ్రింక్స్ తేవడానికి.

పేరుకి ఓ సినిమా కంపెనీ ఆఫీసన్నమాటేగానీ కనీసం ఓ ఫ్రిజైనా సమకూర్చుకోలేదింకా.

ఏదీ ఎక్కడలేని డబ్బూ ప్రకటన ఖర్చులకే సరిపోతూ వుంది. రెస్పాన్స్ చూద్దామా అంటే అంతంత మాత్రంగానే ఉంది. సరైన క్యాండిడేట్స్ ఒకరిద్దరు తగిల్తే అన్ని హంగులూ సమకూర్చుకోవచ్చు. కానీ వచ్చే వాళ్లందరూ సాదాసీదా మనుషులే వస్తున్నారు!

"ఇప్పుడు కూల్‌డ్రింక్సూ అవీ ఎందుకండీ? అయినా నేను తాగే వచ్చానండి" అందామె బిడియంగా నవ్వుతూ.

నవ్వు బాగుంది. కంఠమూ బాగానే ఉంది.

అఫ్‌కోర్స్. కంఠంతో పనేముంది లేండి. వేరేవాళ్లతో డబ్బింగ్ చెప్పించవచ్చు. అదైనా నేను నిజంగా సినిమా తీసినప్పటిమాట కదా?!

"ఏమిటి? కూల్‌డ్రింకా?!" నేనూ నవ్వుతూనే అడిగాను.

"అఁ...అవునండి. కా...కా....కాదండి. కాఫీకండి!" అందామె.

"కాఫీతాగితే కూల్‌డ్రింక్ తాక్కూడదని రూలేం లేదు. అద్సరేగాని నీతోపాటు మీ పెద్దవాళ్లెవరయినా వచ్చారా!" అన్నాను.

"లేదండీ! నేనొక్కదాన్నే వచ్చాను...." ఆమె చెప్పింది.

"పోనీ మీ ఇంట్లో చెప్పైనా వచ్చావా?"

"చెబితే పంపిస్తారా అండీ? అందుకని చెప్పకుండానే వచ్చానండి..."

ఆమె మాటల్లోని కోనసీమ యాస నాకు తమాషాగా అనిపించింది.

"ఇంట్లో చెప్పకుండా వచ్చావా? మరి ఎక్కడ

బసచేశావ్?" అడిగాను.

ఎక్కడా లేదండీ. సూట్‌కేస్ క్లాక్‌రూంలో పెట్టి నేరుగా ఇక్కడికొచ్చేశానండి. మీకు నేను నచ్చితే వెళ్ళి సూట్‌కేస్ తెచ్చుకుంటా లేదంటే మళ్లీ ఇంటికెళ్లిపోతానండి..." ఆమె మెలికలు తిరుగుతూ చెప్పింది.

"నువ్వసలు ఏ వేషం వెయ్యాలనుకుంటున్నావ్?"

"ఆయఁ....ఇస్తే హీరోయిన్ వేషమండి. లేకపోతే మీ ఇష్టమండి..."

"అంటే ఏ వేషం ఇస్తే అదే వేస్తానంటావు?"

"మరింతే గదండీ? నాలాంటి కొత్తోళ్లు ఫలానా వేషమే కావాలని పట్టుబడితే ఎలా కుదురుద్దండీ?" ఆమె కళ్లని చక్రాల్లా తిప్పుతూ ఎంతో విజ్ఞురాలికి మల్లే అంది.

"వ్యాంప్ వేషం ఇచ్చినా చేస్తావా?!" నేను సీరియస్‌గా అడిగాను.

ఆమె నాలుగైదు క్షణాలు ఆలోచించింది.

"ఒకప్పుడు జయసుధగారు కూడా మొదట్లో వ్యాంప్ వేషాలు వేసి ఆ తర్వాత హీరోయిన్ అయ్యారు కదండీ!....అంచేత వ్యాంప్‌గా వెయ్యడానికి నాకేం అభ్యంతరం లేదండి" తనకున్న సినీ విజ్ఞానాన్నంతా వ్యక్తం చేస్తూ.

ఆమె అలా అంటుంటే నాకు పిసరంత జాలేసింది. క్షణకాలం పాటు గుండె కొంచెం భారంగా అయ్యింది.

అయినా తప్పేదేముందీ?

జాలికన్నా ఎగ్జిస్టెన్స్ ముఖ్యం.

"వెరిగుడ్ అమ్మాయ్! ఆపాటి అవగాహనుంటే చాలు ఈ ఫీల్డ్‌లో ఎంతయినా ఎదిగిపోవచ్చు. అన్నట్టు నువ్ చెప్పిన లిస్ట్‌లో సిల్క్ స్మిత నొదిలేశావ్" అన్నాను నవ్వుతూ.

"అవునండ్కీ, మరేనండి. మర్చిపోయానండి...."అంది మళ్లీ మెలికలు తిరిగిపోతూ.

అంతలో అప్పన్న వచ్చి ఆమె వెనుకగా నిలబడి పెదవి విరిచాడు. అతను నోరు విప్పి చెప్పకపోయినా నా కర్థమైపోయింది షాపువాడు కూల్‌డ్రింక్స్ ఇవ్వను పొమ్మన్నాడని.

అయినాసరే

"ఏం అప్పన్నా? కూల్‌డ్రింక్స్ తేలేదా?!" అనడిగాను.

"మనషాపులో ఫ్రిజ్ పని చేయడం లేదంట సార్! కూల్‌డ్రింక్స్ చల్లగా లేవంట. మీరు తెమ్మంటే తెస్తాను" అన్నాడు అప్పన్న.

"అవసరంలేదు. చల్లగా లేనప్పుడు కూల్‌డ్రింక్స్ దేనికి? ఏమ్మా అంతేకదూ?" చివరి ముక్క ఆ అమ్మాయి నుద్దేశించి అన్నాను.

## రాణీముఖర్జీ ఇష్టాలు

**ఇష్టమైన రంగు:** నలుపు.

**దుస్తులు:** సౌకర్యంగా వుండే తేలికైనవి, కచ్చితంగా ఖరీదైనవీ, ఆడంబరమైనవీ, ఫ్యాషనబుల్‌వీ కాదు.

**నగలు:** సాధారణమైన డిజైనులతో వుండేవి. తళుకులూ, మెరుపులూ లేనివి.

**నచ్చిన తారలు:** అమితాభ్‌బచ్చన్, షారూఖ్‌ఖాన్, గోవింద, అమీర్‌ఖాన్, శ్రీదేవి, మాధురీదీక్షిత్, కాజోల్.

**నచ్చిన పానీయాలు:** మంచినీరు, మామూలు టీ.

**నచ్చిన ఆహారపదార్థాలు:** పప్పుఅన్నం, తందూరీచికెన్, ఆలూకూర.


**పశ్చాత్తాపపడింది:** మణిరత్నం చిత్రంలో నటించే అవకాశాన్ని పోగొట్టుకున్నందుకు.

**స్వప్నసుందరుడు?:** తెలివిగలవాడూ, ఉదారుడూ, కరుణాహృదయుడూ, బ్యాలెన్స్‌డ్‌గా వుండే వ్యక్తి అయ్యుండాలి.

**నమ్మేది:** పనినే!

**చిరునామా:** 405, శాంతిబిల్డింగ్, బీ వింగ్, చౌథామూలా, కల్యాణ్‌కాంప్లెక్స్ యారీరోడ్, అంధేరీ(వెస్ట్), ముంబయి-16.

ఎన్.



"ఆయఁ అంతేనండి" అందామె.

"సరే అప్పన్నా! నువ్ మన ముకుంద్ గారింటికెళ్లి నేనర్జంటుగా రమ్మంటున్నానని చెప్పి పిల్చుకురా! ఇక్కడ ప్రమీల అనే ఆర్టిస్ట్‌ని వ్యాంప్‌గా సెలక్ట్ చేశాను. ఆమెని మన డైరెక్టర్‌గారి దగ్గరకి తీసుకెళ్లాలని చెప్పు" అన్నాను అప్పన్నతో.

"అలాగేసార్!" అని అప్పన్న వెళ్లిపోయాడు.

"సార్?!!"ఆమె విభ్రాంతిగా అంది "నిజంగా....నిజంగా మీరు నన్ను సెలక్ట్ చేశారా అండీ? నిజంగా నేను మీ సిన్మాలో వ్యాంప్‌గా నటించబోతున్నానా అండీ?!"

"భలేదానివే అమ్మాయ్! నీకా సందేహం దేనికి? ఏం డిస్కోశాంతి నీకన్నా అందంగా ఉంటుందా? సిల్క్‌స్మిత నీకన్నా అందంగా ఉంటుందా?"

నేనల్లా అంటుంటే ఆమె కళ్లు ఎంతో అందంగా మెరిశాయ్.

"థ్యాంక్సండీ! చాలా సంతోషమండీ! మీరుణం ఈ జన్మకి తీర్చుకోలేనండీ!" అంది కృతజ్ఞతగా చేతులు జోడిస్తూ.

మనస్సు కలుక్కుమంది.

అయినా తమాయించుకున్నాను.

"దాందేముందమ్మా? నువ్ బాగా నటిస్తే చాలు రుణం తీర్చుకోవడానికి అంతకన్నా ఇంకేం చెయ్యక్కర్లేదు" అనేశాను తేలిగ్గా.

ఓ అరగంట తర్వాత అప్పన్న ముకుంద్‌ని వెంటబెట్టుకొచ్చాడు.

"ఈ అమ్మాయేనా?" అన్నాడు ముకుంద్ ప్రమీల కేసి తెరిపారజూస్తూ.

"అవును. పేరు ప్రమీల. ఊరు అమలాపురం. టెన్త్‌క్లాస్ పాసయ్యింది. చూడమ్మా ఇతను ముకుంద్ అని మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ప్రొడక్షన్ వ్యవహారాలన్నీ ఈయనే చూస్తుంటారు. నువ్వాయనతో పాటు వెళ్తే డైరెక్టర్‌గారు నీకక్కడ స్క్రీన్ టెస్ట్ చేస్తారు" అన్నాను.

"అలాగేనండి" అంది ప్రమీల.

"కారు రిపేరు కిచ్చాను. ఆటోలో వెళ్లమంటారా?" అన్నాడు ముకుంద్.

"వెళ్లండి ఫర్వాలేదు. ఏమ్మా నీకేమన్నా అభ్యంతరమా?" అన్నాను.

"అబ్బే లేదండీ?" అంది ప్రమీల.

"సరే తొందరగా బయల్దేరండి...."

ఓ అయిదు నిమిషాల తర్వాత...ముకుంద్ ప్రమీలని వెంటబెట్టుకుని వెళ్లిపోతుంటే నా మనసు చేదుగా అయిపోయింది.

చేదో తీపో మొత్తానికి ఎలాగోలా బ్రతకాలిగా?

ప్రమీలని స్క్రీన్ టెస్ట్‌కి అప్పగించాక ముకుంద్ కనీసం ఐదువేలన్నా తెస్తాడు....

మరో ప్రమీల వచ్చేదాకా ఎలాగోలా బ్రతికేయొచ్చు.

●